# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శుక్రవారం | 24 | మార్చి | 2023 | పేజీలు : 8




- పంట నష్టంపై కేంద్రాన్ని అర్థించేది లేదు
- రైతులను, కౌలు రైతులను మేమే ఆదుకుంటాం
- అన్నదాతలు ధైర్యం చెడొద్దు... బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంది...
- బిజెపికి రాజకీయాలు తప్ప, రైతుల బాధలు పట్టవు
- కరీంనగర్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి కెసిఆర్



# రైతులకు భరోసా

కరీంనగర్ బ్యూరో, మార్చి 23 (మనం న్యూస్): ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తెలంగాణలో జరిగిన పంట నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపి వారిని అర్థించేది లేదని, రాష్ట్రంలోని రైతులతో పాటు కౌలు రైతులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే అన్ని విధాలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. అన్నదాతలకు అందించేదాన్ని నష్టపరిహారం అనరని, దాన్ని సహాయ పునరావాస చర్యలుగా పరిగణిస్తామన్నారు. ఎలాంటి పరిస్థితులెదురైనా అన్నదాతల్లో ధైర్యం చెడకూడదని, అన్ని విధాలా కంటికి రెప్పలా కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని భరోసానిచ్చారు. పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు పది వేల రూపాయల చొప్పున పరిహారాన్ని అందిస్తామని ఆయన హామీనిచ్చారు. సిఎం కెసిఆర్ కరీంనగర్ జిల్లాలోని పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వర్షప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయం నుండి ఖమ్మం, వరంగల్, మహబూబాద్ జిల్లాల్లో పర్యటించిన కెసిఆర్ మధ్యాహ్నం 4 గంటలకు హెలికాప్టర్ ద్వారా జిల్లాలోని రామడుగు మండలం లక్ష్మీపూర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, దాసరి మనోహర్‌రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన సిఎం కెసిఆర్ రైతులతో మాట్లాడి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి కేవలం రాజకీయాలు మిగతా 2లో..



## ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి

నెల రోజుల్లో న్యాయవాదులకు ఇళ్ళ స్థలాలు

మంత్రి గంగుల కమలాకర్

2 లో



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, మార్చి 23, (మనం న్యూస్): విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచి తో కూడిన నాణ్యమైన భోజనం అందించాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.గురువారం సిరిసిల్ల పట్టణం పెద్దూరు మహాత్మా జ్యోతిబా పూలే టీఎస్ బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలనుజిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు.అనంతరం గురుకులంలో నీ మరుగుదొడ్లను పరిశీలించారు. కొన్ని టాయిలెట్ బ్లాక్ లలోనల్లాలను రిపేర్ చేయించాలనీ తెలిపారు. గురుకులంలోని మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తరగతి గదుల్లో బోధన జరుగుతున్న తీరు ను పరిశీలించారు. భోజనానికి సంభందించిన మెనూ ను తప్పనిసరిగా పాటించాలని వసతి గృహం సిబ్బందిని ఆదేశించారు. నిత్యావసరాల స్టాక్ ను రిజిస్టర్ లలో నమోదు లను పరిశీలించారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా



కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా



మొదటి పేజీ తరువాయి..

చేయడం తప్ప, అన్నదాతల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని విమర్శిం చారు. దేశంలో ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప, రైతులకు అండగా నిలిచే బీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవన్నారు. భారతదేశంలో కొత్తగా వ్యవసాయ పాలసీ రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పుడు దేశంలో ఒక డ్రామా నడుస్తోందని, ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మరీ దుర్మార్గంగా ఉందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగానే తాము పంట నష్టంపై వారికి నివేదిక పంపాలనుకోవడం లేదని, రాష్ట్ర రైతులను తామే వంద శాతం కాపాడుకుంటామని వ్యాఖ్యానించారు.

## ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి



కరీంనగర లీగల్, మార్చి23 (మనంన్యూస్): తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కీలకమని, న్యాయ వాదులకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న డిజిటల్ లైబ్రరీ ,పెండింగ్ పనుల నిధులను మంజూరు చేసి ఉత్తర్వులను బార్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎర్రం రాజారెడ్డి, నాయకులకు మంత్రి గంగుల అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, కరీంనగర్ లాయర్లకు ఇచ్చిన హామీ మేరకు నెల రోజుల్లో ఇళ్ళ స్థలాలు ఇప్పించే దుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అందుకు మీ సహకారం కావాలని అన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ఫసల్ భీమా అమలులో తెలంగాణ ప్రభుత్వం విఫలం

### బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి

పెద్దపల్లి, మార్చి 23(మనం ప్రతినిధి): అన్నదాతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకం అమల్లో తెలంగాణా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు, సుద్దాల సింగిల్ విండో చైర్మన్ గడ్డం మైపాల్‌రెడ్డి ఆరోపిం చారు. ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పొలాలను సంద ర్శించిన ఆయన, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ వడగండ్ల వానతో మిర్చి మొక్కజొన్న, వరి పండ్ల తోటలు పూర్తిగా





ధ్వంసం అయ్యాయని, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయలేదని మండిపడ్డారు. ఆపద కాలంలో రైతులకు అండగా ఉండే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినట్లయితే రైతులకు ఇంత అన్యాయం జరిగేది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50వేలు నష్ట పరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, మండలాధ్యక్షుడు పర్శ సమ్మయ్య, తూడి రవిందర్, కొమ్ము తిరుపతి, నాంసాని తిరుపతి, పర్శ శంకర్, పెండ్యాల కుమార్, కూకట్ల నాగరాజు, చిట్టవేన సదయ్య, ఎనగందుల సతీష్, భూషణవేన వేణ శ్రీనివాస్‌గౌడ్, మీసా సుధాకర్, కొల్లరి సంతోష్ లతో పాటు పాల్గొన్నారు.

# సిపిఎం జన చైతన్య యాత్ర బుక్లెట్స్ ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్

మంథని,మార్చి 23 మనం న్యూస్ : సిపిఎం జనచైతన్య యాత్ర యొక్క బుక్లెట్స్‌ను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక,నిరుపేద ప్రజలపై దాడి మొదలు పెట్టిందని ఒక ప్రక్క నిత్య అవసరాల వస్తువుల ధరలు పెట్రోలు,డీజిల్,గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మరో ప్రక్క రైతులపై రైతు వ్యతిరేక చట్టాలు,విద్యుత్ వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి రైతుల మెడపై ఉరితాడు పెడుతుందని విమ ర్శించారు. విద్యారంగాన్ని కాషాయికరణ చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు విద్యారంగాన్ని అప్పజెప్పుతున్నారని అన్నారు.దేశంలో ఉన్న బొగ్గుగనీలు ,రైలు,విమాన ఎల్ఐసి లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ద్వారా దత్తం చేస్తూ కార్మికుల జీవితాలను రోడ్డుపాలు చేస్తుందని ఈ సంద ర్భంగా ఆయన పేర్కొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు, గిరిజనులు,ముస్లిం,క్రిస్టియన్,మైనార్టీలు మీద దాడులు పెరిగాయన్నారు. బిజెపి నిరంకుశ పాలను నిరసిస్తూ కొనసాగే జన చైతన్య యాత్ర జయప్రదం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్



చైర్మన్ పుట్ట శైలజ,ఎంపీపీ కొండ శంకర్,జడ్పీటిసి తగరం సుమలత,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుమారస్వామి,మహేశ్వరి,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసును సీబీఐకి అప్పగించాలని వినతి



### సీఎం కేసీఆర్ 30లక్షల నిరుద్యోగులకు సమాధానం చెప్పాలి

### బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉషా

పెద్దపల్లి, మార్చి23(మనం ప్రతినిధి): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ఘ టనపై తక్షణమే సీబీఐతో విచారణ చేపట్టాలని కేసీఆర్ కుటుంబ సభ్యులు 30లక్షల నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉషా, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజుతో కలిసి గురువారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం దాసరి ఉషా మాట్లాడుతూ ప్రభుత్వం చేతకాని తనం తోనే టీఎస్పీఎస్సీలో పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపించారు. జరిగిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేసే సిట్‌కు కేసును అప్పజెప్పి లీకులు చేసిన వారిని కాపాడే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే పేపర్ లీకేజీ కేసును సీబీఐకి అప్పజెప్పి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఎంతటి వారైనా సరే తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆవినతిలో కోరారు. పేపర్ లీక్ సమస్యను మొదటగా బీఎస్పీ పార్టీ వెలుగులోకి తెచ్చిందని ఆమె తెలిపారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అమరణ నిరాహార దీక్ష పోరాట ఫలితంగా ప్రభుత్వం 4గంటల్లో దిగి వచ్చి పరీక్షలను రద్దు చేసిందని ఆమె అన్నారు. నిరుద్యోగులకు బీఎస్పీ అండగా ఉండి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ ములుమోరి చంద్రశేఖర్, జిల్లా జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా కోశాధికారి గడ్డం శేషాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య,



మంథని అసెంబ్లీ ఇంచార్జీ జనగామ రవికుమార్, ఉపాధ్యక్షులు నర్ర గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, బీఎస్పీ సీనియర్ నాయకులు, ఆయా అసెంబ్లీ ఇంచార్జీలు, మండలాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, పట్టణాధ్యక్షులు, మండల కోఆర్డీనేటర్లు, గ్రామ మహిళా కన్వీనర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మహా ధర్నాను విజయవంతం చేయాలి

## బిజెపి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి ప్రవీణ్‌రావు



కరీంనగర్, మార్చి 23 (మనం న్యూస్):టిఎస్పీపిఎస్సీ పేపర్ల లీకేజి వ్యవహారంపై నిరుద్యోగులకు జరిగిన అన్యాయానికి నిరసనగా, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25వ తేదీన హైదరాబాద్‌లో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి బోయినపల్లి ప్రవీణ్‌రావు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ ఇన్నేళ్లకు బిఆర్ ఎస్ ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చినట్లే ఇచ్చి పేపర్ లీకేజీ అంశంతో ఆ పరీక్షలను రద్దుచేసి నిరుద్యోగుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందన్నా రు. పేపర్ లీకేజీతో కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాడమాడుతుందనే విషయం దీంతో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఉద్యోగాలు కల్పించి నిరుద్యో గుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితి రాష్ట్రంలో ఉందని, అందుకేనిరుద్యోగుల వ్యతిరేక కెసిఆర్ సర్కార్ ప్రభుత్వా నికి తగిన గుణపాఠం చెప్పడానికి బిజెపి ఎనలేని పోరాటం చేస్తుం దన్నారు. ముఖ్యంగా పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని జిల్లాలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన కనుసల్లో పనిచేసే సిట్ వ్యవస్థతో పేపర్ లీకేజీ వ్యవహారాన్నిమరుగునపెట్టే ఆస్కారం ఉంద ని, ఇదివరకు అనేక అంశాల్లో వేసిన సిట్ దర్యాప్తుల సంగతి ఏంటో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్ పై ఎవ రికీ నమ్మకం లేదని, అందుకే నిరుద్యోగులకు న్యా యం చేయాలంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిజెపి మొద టి నుండి డిమాండ్ చేస్తుందన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగు ల జీవితాలను కెసిఆర్ ప్రభుత్వం రోడ్డుపాలు చేసిం దని, అందుకే నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సమస్యను పరిష్క రించాలనే ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వంపై బిజెపి పోరాటం చేస్తుం దన్నారు. అందులో భాగంగా ఈనెల 25న హైదరాబాదులోని ఇందిరా గార్డెన్ ధర్నా చౌక్ లో తలపెట్టిన నిరుద్యోగ మహాధర్నాను విజయవంతం చేయడానికి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బిజెపి శ్రేణులు కదిలి రావాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా నిరుద్యోగులు అందర్నీ మహాధర్నాలో భాగస్వామ్యం చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలని సూచించారు.

## రాజ్ కహాని సినిమాను విజయవంతం చేయాలి

### కథానాయకుడు కార్తికేన్ రాజు



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 23 (మనం న్యూస్):సృష్టిలో అన్నిటికన్న మహోన్నతమైన అమ్మ ప్రేమ ఇతివృత్తంగా నిర్మించిన రాజ్ కహానీ సినిమాను జిల్లా ప్రేక్షకులు ఆదరించి విజయవంతం చేయాలని ఆ సినిమా కథానాయకుడు కార్తికేన్ రాజు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 24న విడుదల కానున్న ఈ సినిమాను వీక్షించి జిల్లా ప్రజలు తమకు ప్రోత్సాహన్నందించాలన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తాను స్వయంగా నటించి, నిర్మించి, దర్శకత్వం వహించిన సినిమాను ప్రేక్షకులు ఆదరించి, ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేశారు. పుట్టిన గడ్డ ఇచ్చిన ధైర్యంతో కత్తిమీద సాముల సినిమా పూర్తి చేశామని, తాము పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతం నుండి వచ్చామని చెప్పుకునేందుకు ఇష్టపడని పరిస్థితుల నుండి ఇక్కడి కళాకారులు పూర్తిస్థాయిలో నిలదొక్కుకునే విధంగా సినిమా పరిశ్రమ తయారయ్యిందని చెప్పారు. సినిమా ఇతి వృత్తమంతా అమ్మ ప్రేమ మీద ఆధారపడి ఉంటుందని, అమ్మను ప్రేమించే ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అని చెప్పారు. తెలంగాణ నుండి మొట్టమొదటగా జెండా ఎగురవేసిన ఏకైక నటుడు మల్లారెడ్డి అని కొనియాడారు. సినీ నటుడు మల్లారెడ్డి మాట్లాడుతూ తిమ్మాపూర్ కు, కళాకారులకు ఎనలేని సంబంధం ఉందన్నారు. తాను 35ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో చిన్న పాత్రలతో ముందుకుసాగుతునట్లు చెప్పారు. రాజ్ కహానీ సినిమా మతసామరస్యంతో కూడిందని, ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో సినిమా సహ నిర్మాత ధార్మికేన్ రాజు, నటులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

### సిపిఎం జోన్ కార్యదర్శి అశోక్



జమ్మికుంట, మార్చి 23 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26వ తేదీన కరీంనగర్ జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం జమ్మికుంట బస్టాండ్ లో సిపిఎం జమ్మికుంట జోన్ కమిటీ ఆధ్వర్యంలో చైతన్య యాత్ర కరపత్రం ఆవిష్కరణ చేసి, ప్రయాణ ప్రాంగణం, గాంధీ చౌక్ లోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తులమని ప్రగల్భాలు పలుకుతున్న బిజెపి, దేశంలోని సంపదను దోచి అదాని, అంబానిలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. నిత్యావసర ధరలను రోజురోజుకూ పెంచుతూ పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు తిరుగుతూ సిపిఎం జనచైతన్య యాత్ర ఈ నెల 26వ తేదీన కరీంనగర్ చేరుకుంటుందన్నారు. ఈయాత్రకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య నాయకత్వం వహిస్తారని, ప్రజలు, మేధావులు, కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, దండిగారి సతీష్, సిహెచ్.రాములు, నాయకులు కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టల మల్లన్న, కేతమ్మ, మేడలమ్మ కళ్యాణోత్సవం



కోనరావుపేట, మార్చి 23 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని అతి పురాతనమైన పుట్టల మల్లన్న దేవాలయంలో గురువారం పుట్టల మల్లన్న, కేతమ్మ, మేడలమ్మ, పుట్టల ఎల్లమ్మ, మునిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారిని, అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చేకుంట మహేష్ యాదవ్, వైస్ చైర్మన్ ఎక్కల దేవి కొమురయ్య, మాజీ చైర్మన్ పబ్బ అంజయ్య, సర్పంచులు కదిరే శ్రీనివాస్, కెందే గంగాధర్, మానక సత్యం, చేపూరి గంగాధర్ భక్తులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ క్లబ్‌కు క్రికెట్ కిట్ అందించిన నాగరాజుశర్మ



ఇల్లంతకుంట, మార్చి 23 (మనం న్యూస్): ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఖేలో కరీంనగర్ –జీతో కరీంనగర్ క్రికెట్ పోటిల్లో మానకొండూర్ నియోజకవర్గం స్థాయి లో విజేతగా నిలిచిన ఇల్లంతకుంట న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ యువకులకు 'గంగాధర క్షేత్ర' ఆలయ వ్యవస్థాపకులు, ప్రధాన పూజారి, సమాజసేవకులు మూగు నాగరాజు శర్మ తండ్రి దామోదరశర్మ జ్ఞాపకార్థం 30వేల రూపాయల విలువైన క్రికెట్ కిట్‌తోపాటు ఆటగాళ్లకు బ్యాట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజుశర్మ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, యువత ఆటలు ఆడుకునేందుకు వీలుగా మండలంలో క్రీడా మైదానం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి శిక్ష పట్ల కాంగ్రెస్ నాయకుల మౌన దీక్ష



రాజన్న సిరిసిల్ల, మార్చి 23 (మనం న్యూస్): ఏఐసీసీ అగ్రనేతరాహుల్ గాంధీకి సూరత్ కోర్టు పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష విధించడం పట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల గాంధీ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు కాముని వనిత, వైస్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, టౌన్ కార్యదర్శి కసర్ల రాజు, నక్క నరసయ్య, నూనె శ్రీనివాస్, ప్రశాంత్, కాసర్ల రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిమల్ల భాను, చిందమ్ శ్రీనివాస్, దేవరాజు, సతీష్, మైనారిటీ సెల్ నాయకులు రియాజ్, మోహసిన్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఇంటి పన్ను వసూలు హర్షణీయం

**కౌన్సిలర్ దార్ల కీర్తన**



రాజన్న సిరిసిల్ల, మార్చి 23, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డు పరిధిలో 100 శాతం ఇంటి పన్ను వసూలైన సందర్భంగా మున్సిపల్ కమీషనర్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యలు గురువారం వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన, వార్డ్ ఆఫీసర్ పరశురాములు, బిల్ కలెక్టర్ శేఖర్ కి ఇతర సిబ్బందిని గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దార్ల కీర్తన మాట్లాడుతూ వంద శాతం ఇంటి పన్ను ఎనలేని గౌరవాన్నిపెంచిందని, ఈ సందర్బంగా వార్డు ప్రజలందరికీ, క్రియాశీలకంగా వ్యవహరించిన వార్డు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



రాజన్న సిరిసిల్ల, మార్చి 23, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని 17వ వార్డులో గురువారం వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ-పూర్ణచందర్ ఇంటికి వెళ్లి కళ్యాణ లక్ష్మీ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. వార్డులోని పోగుల విజయ రాములు, పాశికంటి వనజ సతీష్, బల్ల లలిత రాజేందర్, రాపెల్లి అరుణలకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందించారు. ఇట్టి చెక్కులు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ఎంతో రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు గడ్డం సుధాకర్, గడ్డం అనురాధ, సంగెం రాము, సింగం శరత్, రాపెల్లి సాయి, వినయ్ పాల్గొన్నారు.

## ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు



సుల్తానాబాద్, మార్చి 23(మనం న్యూస్): సుల్తానాబాద్ మండల కేంద్రంలో కుమ్మర శాలివాహన జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. శాలివాహన శకం యుగపురుషుడు భారత దేశ పరిపాలకుడు శాలివాహనుడు జయంతి వేడుకలను మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలివాహన జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. భారత దేశ నలుదిక్కుల పరిపాలన దీక్షాపరుడు శాలివాహనుడు పరాక్రమశాలినిగా అభివర్ణిస్తూ పలువురు వక్తలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు నల్లవెల్లి ప్రభాకర్, తౌర్రి కొండ కనకయ్య, తౌర్రికొండ సాయిలు, తౌర్రికొండ సత్యనారాయణ, తౌర్రికొండ రాజేశం, నల్లవేల్లి రాజమౌళి, నాంపల్లి రవీందర్, తౌర్రికొండ లచ్చయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాగేశ్వరిలో సి.పి.ఆర్ టెస్ట్‌పై అవగాహన సదస్సు



తిమ్మాపూర్, మార్చి 23 ( మనం న్యూస్)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలోగురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలోని అధ్యాపకులు, విద్యార్థులకు సి.పి.ఆర్-కార్డియోపల్మోనరీ రిససిటేషన్-సీపీఆర్) టెస్ట్ అంశం పై అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రెటరీ డా. గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఇటీవల కాలంలో వయోభేదం లేకుం డా అకస్మాత్తుగా గుండెపోటులకు గురవుతున్నారని, గుండెపోటు ప్రమాదాల నుండి కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. దీనితో కొంత మేరకు గుండెపోటు మరణాల నుంచికాపాడ వచ్చు అని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పీ.కేశవరెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణా రెడ్డి, డా. రాజేంద్రప్రసాద్ తో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల జన రల్ సెక్రెటరీ డా. గంద్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ డా.డి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపల్ డా.సిహెచ్ శ్రీనివాస్, కళాశాల ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.సాయినాథ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**బిజెపి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్**



కరీంనగర్,మార్చి23( మనంన్యూస్)అమరవీరుల త్యాగాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కరీంనగర్ నగరపాలక సంస్థ బిజెపి కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్ అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలు భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవ్ ల వర్ధంతి, అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని 12 మంది యువకులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి ,బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయి 23 సంవత్సరాల ప్రాంతంలోనే ఉరికొయ్యలపై ఊయలలూగి అమరత్వం పొందిన వీరులు భగత్ సింగ్,రాజగురు,సుఖదేవుల జీవిత పోరాట స్ఫూర్తి, త్యాగం నేటి తరానికి స్ఫూర్తి కావాలనన్నారు.ఈ కార్యక్రమంలో కె.యాదవరాజు, విద్యాసాగర్, ప్రణయ్, వెంకటసాయి, వేణు,దీపక్,కరుణాకర్,తిరుపతి,సాయికిరణ్,మహేందర్ లు రక్తదానం చేశారు.

## ఛలో ఢిల్లీ -మజ్దూర్ కిసాన్‌సంఘర్షర్యాలీని విజయవంతం చేయండి



చిగురుమామిడి-మార్చి23(మనం న్యూస్): ఛలో ఢిల్లీ -మజ్దూర్ కిసాన్‌సంఘర్షర్యాలీని విజయవంతం చేయాలని సిఐటియుజిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కులు,చట్టాల రక్షణ ,నాలుగు లేబర్ కోడ్‌లు ,విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరణ ,మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకానికి బడ్జెట్‌కేటాయింపు, పనిదినాలు 200రోజులకు పెంచాలని, కనీస వేతనం600 రూపాయలు కేటాయించాలని ,ధరల పెరుగుదల నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని,ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తరింపచేయాలని తదితరడిమాండ్లసాధన కోసం వచ్చేనెల 5వ తేదిన లక్షలాది మందితో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ విజయవంతం కోసం ప్రతి మండల్లాలోని గ్రామాల నుండి కార్మికులు,కర్షకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లాసహాయ కార్యదర్శి మారెళ్ల శ్రీలత,నాయకులు సందబోయిన మల్లేషం,వేల్పుల రాములు, పెనుకుల రాజయ్య, గూడెం కుమార్, పోచయ్య,చెరుకు రాజయ్య, కల్పన, మల్లేషం, వెంకటి, సంపత్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు మళ్లీ అవకాశం కల్పించాలి




వీణవంక-మార్చి23 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో చాలా మంది నిరుద్యోగులు వివిధ కారణాల వల్ల గతంలో గ్రూప్-1 పరీక్షకు దరఖాస్తు చేసుకోలేకపోయారని అలాగే పేపర్ లీకేజి కారణంగా ఈ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని ,అర్హులైనవారు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని ,టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాలులీకేజి చేసిన వారినికఠినంగా శిక్షించాలని మండల బిజేపి యువమోర్చానాయకులు మోర్తాల రఘువరణ్ అన్నారు. అలాగే ఉస్మానియాతోపాటు పలు యూనివర్సిటీలలో పిహెచ్‌డి విద్యార్థుల వార్షికఫీజును 2500 రూపాయాల నుండి ఏకంగా 25వేల రూపాయలకు పెంచారని ఈ నిర్ణయం వల్ల పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులు పరిశోధన రంగానికి దూరం అయ్యే అవకాశం ఉందని అన్నారు. పెంచిన ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

## 23వ సారి రక్తదానం చేసిన ప్రాణదాత

**మిషన్ స్మైల్ సంస్థ అధ్యక్షుడు విద్యాసాగర్**

పెద్దపల్లి, మార్చి 23(మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలానికి చెందిన మిషన్ స్మైల్ సంస్థ అధ్యక్షులు విద్యాసాగర్ 23సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. గురువారం భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మిషన్ స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలానికి చెందిన మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ తెలంగాణ అధ్యక్షుడు గంగిపెల్లి విద్యాసాగర్ 23సార్లు స్వచ్ఛంధంగా రక్తదానం చేసి ప్రాణదాతగా మిగిలాడు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తులను స్మరిస్తూ ఆపదలో ఉన్న పేషేంట్‌కి రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎంతో మందిని ఆపదలో ఆదుకుంటున్న మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విద్యాసాగర్‌ని మరియు సంస్థ సభ్యులను కరీంనగర్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, నేషనల్




యూత్ ప్రాజెక్టు స్టేట్‌కో ఆర్డినేటర్ యాదవరాజులు అభినందించారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధితో..

# నగరాలకు వలస వెళ్లిన వారు గ్రామాలకు తిరిగి వస్తున్నారు

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం చేస్తోన్న కృషితో తెలంగాణలో వ్యవసాయరంగం అభివృద్ధి చెంది, గతంలో పట్టణాలకు, నగరాలకు వలస వెళ్లిన వారు గ్రామాలకు తిరిగి వచ్చే పరిస్తితి ఏర్పడిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల నియోజకవర్గ స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం 2023 కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ దావ వసంతతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం జారి చేసిన అవార్డులను అందజేసి అబినంధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ లో మరోసారి తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని సిఎం కెసిఆర్ చేపట్టిన పల్లె ప్రగతి పథకం ప్రగతి ఫలాలే ఈ అవార్డులు అన్నారు. సిఎం మార్గదర్శకత్వంలోనే స్వచ్ఛ సర్వేక్షణ్ లో ప్రకటించే ప్రతి అవార్డుల్లోనూ తెలంగాణ ప్రథమ స్థానాల్లో నిలుస్తూనే ఉందన్నారు. అవార్డులు రావడంలో ప్రజా ప్రతినిదులు,అధికారుల పాత్ర కీలకమన్నారు. మహాత్మా గాంధీ పల్లెలు దేశానికి పట్టు కొమ్మలు అని



అన్నారని దానికి అనుగుణంగా బాపూజీ ఆశయాల మేరకు సిఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం లో గ్రామాలను అభివృద్ధి పరుస్తున్నారన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ రజని



మెట్ పల్లి రూరల్, మార్చి 23 (మనం న్యూస్)ః జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ గూడూరు రజని తిరుపతి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంధత్వరహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిద్దేందుకు కెసిఆర్ అమలుచేస్తోన్న కంటి వెలుగు పథకాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కంటి చూపు ఇబ్బందులున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ శిబిరాల్లో పరీక్షలు చేయించుకుని, అవసరమైన వారు కళ్లద్దాలు ఉచితంగా పొందాలని సూచించారు. శస్త్ర చికిత్సలు అవసరమున్న వారికి ప్రభుత్వమే ఉచితంగా నిర్వహింపజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి మెరుగు అశోక్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, వర్కర్లు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



జమ్మికుంట, మార్చి 23 (మనం న్యూస్)ః టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ కు తరలి వెళ్ళనున్నారనే సమాచారం మేరకు జమ్మికుంట పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులను జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తున్న తమను ఆరెస్టు చేయడం సరైంది కాదన్నారు. అరెస్టు చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అదుపులో తీసుకున్న వారిలో కాంగ్రెస్ నాయకులు పింగిలి రాకేష్, గూడేపు సారంగపాణి, పూదరి శివకుమార్ గౌడ్, ఎండి సలీం, సతీష్ రెడ్డి తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన గెల్లు




జమ్మికుంట, మార్చి 23 (మనం న్యూస్)ః జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు భాస్కర్ తల్లి జగదీశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను హుజరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, బిఆర్ఎస్వి నాయకులు కుమార్, ఆవుల తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల మౌన దీక్ష



గంభీరావుపేట, మార్చి 23 (మనం న్యూస్)ః ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మౌన నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట శాంతియుత మౌన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పరశురాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లచ్చయ్య, పాపాగారి రాజు, ఓరుగంటి నరసింహులు, రాఘవేందర్ రెడ్డి, తాహెర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి వండర్ బుక్ అఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ అవార్డు




కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 23 (మనం న్యూస్)ః అక్టోబర్ నెలలో ఒకే రోజు 124 కంటి ఆపరేషన్లు చేసిన లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ ఉదార నేత్ర ఆసుపత్రికి వండర్ బుక్ అఫ్ ఇంటర్నేషనల్ అవార్డు లభించింది. అవార్డు నిర్వాహకులు అందించిన ధృవీకరణ పత్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్‌లకు గురువారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రిలో నిర్వహిస్తోన్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య శోభకృత్ నామసంవత్సర వేడుకలు



వీణవంక-మార్చి 23(మనం న్యూస్): తెలుగునూతనసంవత్సరం (శోభకృత్),ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలం లోని అన్ని గ్రామాలలో ప్రజలు ఆనందోత్సవాల మధ్యవేడుకలు జరుపుకున్నారు. మామిడాలపల్లి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు సంతోష్‌చార్యులు, నరసింహచార్యులు పంచాంగశ్రవణం చేశారు. ఏ యే రాశుల వారికి గ్రహగతులు ఎలా ఉన్నాయో భక్తులకు వివరించారు. అలాగే ఈసంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పంటలు బాగా పండుతాయని అన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆశీర్వచనం చేసి ఉగాది పచ్చడి తీర్థం ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి తో పాటు పలువురుభక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



వీణవంక-మార్చి23(మనంన్యూస్): ఇటీవల కురిసిన అకాలవర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి కెసీఆర్ కరీంనగర్ జిల్లా రామడుగు మండలానికి వచ్చిన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందుస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపడంప్రతి పౌరుడు హక్కు అని అలాంటిహక్కులనుకాలరాస్తూ బిఆర్ఎస్ ప్రభు త్వం ప్రతిపక్షాలను అణచివేస్తుందని,ఇలాంటి అక్రమ అరెస్ట్‌లకు భయపడేదిలేదని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్‌రెడ్డి, నాయకులు గంగాడి రాజిరెడ్డి, ఎండి.రజాక్, ఎండి. అన్వర్,పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలి

వీణవంక-మార్చి 23(మనం న్యూస్): మధ్యాహ్నభోజన కార్మికులకు పెంచిన వేతనం3వేల రూపాయలను వెంటనే చెల్లించాలని మండలం లోని మధ్యాహ్న భోజనకార్మికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 నెలలక్రితం ప్రస్తుతం ఇస్తున్నవేతనం 1000 రూపాయలను 3వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ముందు ధర్నా చేశామని దీనికి స్పందించిన ముఖ్యమంత్రికెసీఆర్ నెలసరి వేతనం వెయ్యి రూపాయ ల నుండి 3వేలకు పెంచుతున్నామని హామీ ఇచ్చి తమతో సమ్మెను విరమింపచేశారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు పెంచిన వేతనాలు అమలు చేయలేదని ,ఆర్థికంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చిరుధాన్యాలు చిన్నారుల ఆరోగ్యానికి కీలకం

## సిడిపిఓ వీరలక్ష్మి

జగిత్యాల ప్రతినిధి మార్చి 23 ( మనం న్యూస్): అధిక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని ఐసిడిఎస్ సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు. గురువారం జగిత్యాల పట్టణ, రూరల్ మండలంలోని సంగం పెల్లి, సోమంపెల్లి, తక్కల్లపెల్లి, ఆబ్సిపూర్, కల్లెడ. బాలపెల్లి, పొరండ్ల, టి ఆర్ నగర్ తదితర గ్రామాల్లోని అన్ని అంగన్వాడి కేంద్రములలో పోషణ్ పఖ్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ





స్థానికంగా లభించే మినుములు, మిల్లెట్లు దైనందిన జీవితంలో భాగం కావాలన్నారు. చిరుధాన్యాల ఉపయోగం, ప్రాముఖ్యత గురించి పిల్లలకు, తల్లులకు వివరించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు అందరి కృషి చేయాలని, పోషణ్ పంచాయతిని ప్రోత్సహించాలని సూచించారు. చిరుధాన్యాల ఉపయోగం, ప్రాముఖ్యత పై సోమన్ పల్లి ,టి ఆర్ నగర్ , కల్లేడ బాలపెళ్ళి , పోరండ్ల పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, లోపపోషణ నిర్మూలన పై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన ర్యాలీ




ఇల్లందకుంట, మార్చి 23 (మనం న్యూస్)ః మండల కేంద్రంలోని చాణక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని బూజునూరు, సీతంపేట గ్రామాల్లో ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని వార్డుల్లో పర్యటించిన ఎన్ఎస్ఎస్‌కు చెందిన విద్యార్థులు ఆహార భద్రత కార్డులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఆసరా పథకం, బ్యాంక్ అకౌంట్, ఇంకుడుగుంతలు, ఉపాది హామి పథకం, మొక్కల పెంపకం వంటి అంశాలపై సర్వే నిర్వహించి అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశవేడుతున్న సంక్షేమ పథకాలపై గ్రామస్థులకు తెలియపరచడంతోపాటు పథకాలపై లబ్ది పొందుతున్న వారి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో బూజు నూరు సర్పంచి సరిగొమ్ముల ఆరుణ సదానందం, సీతంపేట సర్పంచ్ వెంకటస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.చిరంజీవి, డైరెక్టర్ సిహెచ్.శివ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అపీసర్లు సాయిక్రిష్ణ, వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌ది ఎన్నికల ఆర్భాట పర్యటనే

## పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు శ్రీనివాస్‌రెడ్డి



కరీంనగర్, మార్చి 23 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో సిఎం కెసిఆర్ గురువారం నిర్వహించిన పర్యటన ఎన్నికల ఆర్భాటంగానే కొనసాగిందని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదు కోవడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిప దికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ చేసిన పోరాట ఫలితంగానే ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చి నష్టపోయిన పంటలను పరిశీలించారని తెలిపారు. వడగళ్ల వానలకు జిల్లాలో దెబ్బతిన్న పంటల ను ముఖ్యమంత్రి పరిశీలించి మనోధైర్యం ఇవ్వకుండా నష్టపోయిన పంటలకు ఎకరానికి 10వేల రూపాయలు అందిస్తామని ప్రకటిస్తే, అన్నదాతలకు కడుపు నిండుతుందా అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రి ఎప్పుడైనా పంట నష్టపోయిన రైతులను పరామర్శించారా? ఎనిమిదేళ్లుగా పంటలు నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం ఎందుకు చెల్లించడం లేదని శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. రైతులకు మేలు చేయాలని ఆలోచన సీఎంకు ఉంటే ఇప్పటివరకు రైతులకు రావలసిన బకాయలు ఎందుకు విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కౌలు రైతులు ఎకరానికి 20వేల రూపాయలు, పంట పెట్టుబడికి 30 వేల రూపాయలు , మొత్తం ఎకరానికి 50వేల రూపాయలు ఖర్చుపెడితే పంట పూర్తిగా నష్టపోయిన సందర్భంగా ప్రతి రైతుకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, పూర్తి స్థాయిలో రైతు రుణ మాఫీ చేయాలని, సబ్సిడీపై రైతులకు వెంటనే విత్తనాలు ఎరువులు పంపిణీ చేయాలని వంచ శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహనా సదస్సు




ఇల్లందకుంట, మార్చి 23 (మనం న్యూస్)ః ఇల్లందకుంట మండల పరిధిలోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వి.తులసీదాస్ క్షయ వ్యాధి వ్యాపించే విధానం, దాన్ని నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు రావడం, జ్వరము, బరువు తగ్గి ఆకలి మందగించడం, అలసట వంటి లక్షణాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించినారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల వరకు ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం కొరకు వ్యాధిగ్రస్తునికి నెలకు 500 రూపాయలు ప్రభుత్వం బ్యాంకు ఖాతాలో జమచేస్తుందన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి వారోత్సవాలలో భాగంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు క్షయ వ్యాధిపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిబి సూపర్‌వైజర్ దేవేందర్ రెడ్డి హాజరై వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ దామోదర్, పాఠశాల ఉపాధ్యాయులు రేణుకా, రాణి, ఆశా వర్కర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల యజమానికి జరిమానా





ఇల్లందకుంట, మార్చి 23 (మనం న్యూస్ )ః పల్లె ప్రకృతి వనంలోకి గొర్రెలను పంపి, మొక్కలను మేయించిన వాటి యజమానికి గ్రామపంచాయితీ రెండు వేల ఐదు వందల రూపాయల జరిమానా విధించింది. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం వంతడుపుల గ్రామానికి చెందిన కన్నెవేన కొమురయ్య అతని గొర్రెలను ప్రకృతి వనంలోకి మేతకు తీసుకెళ్లడంతో అనేక మొక్కలు లేకుండా పోయాయి. దీంతో పంచాయితీ కార్యదర్శి స్వప్న గురువారం అతనికి రెండువేల ఐదు వందల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రకృతి వనంలోకి పశువులను మేతకు తీసుకువస్తే జరిమానాలు విధించడంతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

# జాన్సన్ గ్లోబల్ స్కూల్ కీర్తిని మరింత ఇనుమడింపజేయాలి

## చొప్పదండి శాసనసభ్యులు రవిశంకర్

కరీంనగర్, మార్చి 23 (మనం న్యూస్)ః పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతోన్న విద్యార్థులు ప్రథమ శ్రేణిలో రాణించి, క్రమశిక్షణకు మరో పేరే జాన్సన్ గ్లోబల్ అనే విధంగా నిలిచి పాఠశాల కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం జాన్సన్ గ్లోబల్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులమత విభేదాలు, ఆస్తులు అంతస్తులు అడ్డు రానిది మానవ జన్మను చైతన్య పరిచే భగవంతుడు ఇచ్చిన ఒకే ఒక ఆయుధం చదువు మాత్రమే అన్నారు. ఆస్తిపాస్తులు ఎన్ని ఉన్నా చదవనేది లేకపోతే జీవితం వ్యర్థమన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. జాన్సన్ గ్లోబల్ హైస్కూల్, ఎస్ వి జె సి విద్యాసంస్థల డైరెక్టర్ సింహాచలం హరి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల బంగారు భవిష్యత్తు లో తమను భాగస్వాముల్ని చేసినందుకు వారి ఆశయాన్ని నెరవేరుస్తామన్నారు. పరీక్షలకు అన్ని విధాలా విద్యార్థులను సిద్ధం చేసినట్లు, తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఏట మాదిరిగా అత్యుత్తమ ఫలితాలు సాధించనున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్‌లు భూమాగౌడ్, కృష్ణ మాధవి గౌడ్ , చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు వడ్లూరి గంగరాజు, ఎస్ వి జె సి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఊట్కూర్ మహిపాల్ రెడ్డి,



డైరెక్టర్‌లు సింహాచలం హరికృష్ణ. కాంతాళ రామ్ రెడ్డి, వెంకట వరప్రసాద్. వంగల సంతోష్ రెడ్డి, విద్యార్థులు , తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 (మనం న్యూస్):శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసాన్ని జరుపుకోవాలని కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎస్పీ భాస్కర్ లు సూచించారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని పండుగ ఏర్పాట్లపై పోలీస్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్ల గురించి వివిధ శాఖల అధికారుల కు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సమయంలో మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉండేలా సానిటేషన్ పనులు చేయాలని త్రాగునీరు అందుబాటులో ఉంచాలని వీధి దీపాలు వెలిగేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కరెంటు




ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదు అని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని, అన్ని కులాల మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదని అట్లాంటి వాటి పై వెంటనే పోలీసువారికి తెలుపాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మాధురి, వినోద్ కుమార్, డీఎస్పీలు ప్రకాష్, రవీంద్రారెడ్డి వివిధ శాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం నిరసన విజయవంతం



మెట్ పల్లి, మార్చి 23 (మనం న్యూస్): సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ' సేవ్ జర్నలిజం' అనే నినాదంతో టియుడబ్ల్యూజె అనుబంధ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నిరసన కార్యక్రమం విజయవంతమైంది. ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు దాసన్ కిషన్, అధ్యక్ష, కార్యదర్శులు ఆగ సురేష్, బూరం సంజీవుల ఆధ్వర్యంలో జర్నలిస్టులు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయుడు గా పనిచేసి ఎన్నో రచనలు చేసిన సర్దార్ భగత్ సింగ్, ఆయన సహచరులు రాజగురు, సుఖ దేవ్ దేశమాత స్వేచ్ఛ కోసం ధైర్యంగా ఉరికంబాన్ని ముద్దాడారన్నారు. వారు ఆత్మబలిదానం చేసిన మార్చి 23 ను వారి పోరాట స్ఫూర్తితో ' సేవ్ జర్నలిజం డే'ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికరంగా అస్తిత్వాన్ని పరిరక్షించాలని, పాత్రికేయుల వృత్తి, వేతన భద్రతలను, హక్కులను రక్షించాలని, పాత్రికేయులపై దాడులను అరికట్టాలన్న డిమాండ్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, హమ్మద్ అజీమ్, సహాయ కార్యదర్శి జంగం విజయ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓంకారి శ్రీనివాస్, కోశాధికారి అలాల రాజేష్, ఈసీ మెంబర్ దాసం శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 23వ సారి రక్తదానం చేసిన మిషన్ స్మైల్ సంస్థ అధ్యక్షులు విద్యాసాగర్



కరీంనగర్, మార్చి 23 (మనం న్యూస్): నేడు దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 92వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మిషన్ స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆర్గనైజేషన్ తెలంగాణ అధ్యక్షులు గంగిపెల్లి విద్యాసాగర్ 23వ స్వచ్ఛంద రక్తదానాన్ని అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశభక్తులను స్మరిస్తూ ఆపదలో ఉన్న పేషేంట్ కి రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎంతో మందిని ఆపదలో ఆదుకుంటున్న మిషన్ స్మైల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు విద్యాసాగర్, సంస్థ సభ్యులను కరీంనగర్ ఒకటవ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, నేషనల్ యూత్ ప్రాజెక్ట్ స్టేట్ కో ఆర్డినేటర్ యాదవరాజు అభినందించారు.

## గొల్లపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు



తిమ్మాపూర్, మార్చి 23 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ మల్లెత్తుల అంజయ్య ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఇంటికో బోనంతో, ప్రతీ ఇంటి నుండి మహిళలు బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతరాజల విన్యాసాలతో బోనాలతో బయలుదేరి ఆలయం వద్దకు సామూహికంగా చేరుకొని అమ్మవారికి బోనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కనిగంటి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పింగిలి నరేందర్ రెడ్డి, కుల సంఘాల అధ్యక్షులు, గ్రామ ప్రతినిధులు, మహిళలు, గ్రామస్తులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి కొచ్చిన కంటి వెలుగు

### కంటి వెలుగు కార్యక్రమంపై సర్వత్ర ప్రశంస



మంథని,మార్చి 23 మనం న్యూస్ : ఇంటికొచ్చి స్వయంగా కంటి పరీక్షలు చేయడంతో కంటి వెలుగు కార్యక్రమంపై సర్వత్ర ప్రశంసలు వెలువడుతున్నాయి. గురువారం మంథని పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు కోమురోజు మారుతీ అనారోగ్యం గురి కాగా ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. ఇది గమనించిన కంటి వెలుగు ఆపరేటర్ సతీష్ స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి కంటి పరీక్షలు నిర్వహించడంతో సర్వత్ర అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా,ఆశా కార్యకర్త రూప,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలు సంక్షేమమే సీఎం లక్ష్యం

### - పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

### - సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం




మంథని,మార్చి 23 మనం న్యూస్ : తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకేపీ ఉద్యోగులకు జీఓ నంబర్ 11 ద్వారా పూ స్కేల్ అమలు చేస్తూ జీఓ ఇచ్చిన సందర్భంగా గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఐకెపి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరుగుతోందని అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు ఇచ్చిరని ప్రభుత్వ ఉద్యోగులు గౌరవంగా బతుకాలన్న సంకల్పంతో అనేక జీఓలను అమలు చేశారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనేక ఏండ్లుగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించే ఐకెపి ఉద్యోగులకు పెస్కేల్ అమలు చేయడం సీఎం కేసీఆర్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. అనంతరం ఐకేపీ ఉద్యోగులు జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్‌ను శాలువాతో సన్మానించి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్,జడ్పిటిసి తగరం సుమలత - శంకర్ లాల్,ఐకెపి మండల అధికారి సంతోషం పద్మ,ఐకెపి ఉద్యోగులు తిరుపతి, రాంబాయి,బిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ రూమును ప్రారంభించి సర్పంచ్ గంట పద్మా వెంకటరమణారెడ్డి



రామగిరి,మార్చి 23 మనం న్యూస్ : కల్వచర్ల గ్రామంలో ప్రాథమిక స్కూల్ ఆవరణంలో రీడ్ కార్నర్ రూమ్ ప్రారంభించిన సర్పంచ్ గంట పద్మా వెంకటరమణారెడ్డి,అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా ఎంపిక అయిన స్కూల్లో ఒకటైన కల్వచర్ల ప్రాథమిక పాఠశాలను ఎంపిక కావడం చాలా సంతోషకరమని వారు అన్నారు. డిఈవో ఆదేశాలనుసారం గ్రంథాలయం పుస్తకాలు పంపిణీ చేసినందున వాటిని సద్వినియోగ పరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సంపూర్ణ విజ్ఞానం నైతిక విలువలు పుస్తక పఠనం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంట పద్మా వెంకటరమణారెడ్డి,ఉపసర్పంచ్ వేము కనకయ్య, విద్యాకమిటీ చైర్మన్ ఎం.మల్లేష్,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు స్నేహలత,హైస్కూల్ హెచ్ఎం వన జ,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చరిత్రకారుల విగ్రహాలు నెలకొల్పడమే మా సంకల్పం

- మహనీయుల స్ఫూర్తితోనే ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి
- 40 ఏండ్ల కుటుంబ పాలనలో అన్ని విధాలుగా వెనుకబడిపోయాం
- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని,మార్చి 23 మనం న్యూస్ : మంథని మున్సిపల్ పరిధిలోని బిక్కలవాగు వంతెనపై బీసీల ఆరాధ్య దైవం మండల్ విగ్రహ ఏర్పాటుకు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్,మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ వందల ఏండ్ల క్రితమే మన భవిష్యత్ గురించి ఆలోచన చేసి పోరాటం చేసిన చరిత్ర కారుల విగ్రహాలు నెలకొల్పడమే తమ సంకల్పమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు నడువాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అత్యధిక శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,అగ్రవర్ణాల్లోని పేదల చైతన్యం కోసం మహనీయుల చరిత్రను తెలిపే కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇందులో భాగంగా మంథని నియోజకవర్గంలో మహనీయులు విగ్రహాలను నెలకొల్పి వారి చరిత్రను చాటిచెప్పే ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఒక బీసీ బిడ్డ చదువుకంటే ఎంత మార్పు వస్తుందో గుర్తించాల్సిన అవసరం ఉందని ఈ క్రమంలో బీసీల ఆరాధ్యదైవమైన బీపీ మండల్ ఆనాడు విద్యా, రాజకీయల్లో అనేక మార్పు తీసుకువచ్చి చూపించిన మహోన్నతమైన వ్యక్తి అని వివరించారు. అలాంటి మహనీయుడి విగ్రహాన్ని ఇక్కడ నెలకొల్పేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,శుక్రవారం బీహార్ రాష్ట్రంలోని బీపీ మండల్ జన్మస్థలాన్ని సందర్శించడానికి వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఆయన చరిత్రను తెలుసుకుని ఈ ప్రాంత ప్రజలకు చాటి చెప్పాలన్నదే తన ఆకాంక్ష అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నియోజకవర్గంలో చరిత్రహీనుల విగ్రహాలను నెలకొల్పారే తప్ప చరిత్రకారులను ఏనాడు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణాల్లోని పేదలను 40 ఏండ్లు ఒకే కుటుంబం పాలించి బంధీ చేసిందన్నారు.

ఈ కుటుంబ పాలనలో మనం ఆర్థికంగా,రాజకీయంగా సామాజికంగా వెనుకబడిపోయామని మన ఎదుగుదలను అడ్డుకున్నది ఆ ఒక్క కుటుంబమేనని అయన అన్నారు. బలహీనవర్గాల్లో చైతన్యం రాకపోతే బానిసలుగానే బుతకాల్సిన పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఈ క్రమంలో ఆనాడు మన భవిష్యత్కోసం,మన హక్కులు,రాజకీయ చైతన్యం కోసం పోరాటం చేసిన మహనీయుల చరిత్రను తెలుసుకునే విధంగా జ్యోతిరావు పూలే,డాక్టర్ భీఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్రాం మొదలు కొమురంభీం, దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ లాంటి మహనీయుల విగ్రహాలను ఈ ప్రాంతంలో నెలకొల్పడం జరుగుతోందన్నారు. అదే విధంగా బీపీ మండల్ చరిత్రను తెలిపి వెలుగులు నింపాలనే ఆలోచనతో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. బహుజన హక్కుల కోసం తనవెంట నడుస్తున్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని ప్రతి ఒక్కరిని ఆయన మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్,జడ్పిటిసి తగరం సుమలత-శంకర్లాల్,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ అనంతరెడ్డి,మంథని మున్సిపల్ వైస్ చైర్మన్,మున్సిపల్ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు

**2025నాటికి దేశంలో టీబీ నిర్మూలనే లక్ష్యంగా కృషి**

**టీబీ లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి**

**జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**



పెద్దపల్లి, మార్చి23(మనం ప్రతినిధి): టీబీ వ్యాధి నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని తన చాంబర్లో నిక్షయ పోషణ యోజన పోస్టర్ను గురువారం కలెక్టర్, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025నాటికి టీబీ రహిత భారతదేశం రూపొందించాల నే లక్ష్యం నిర్దేశించుకొని, దానికి తగిన విధంగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తున్నామని, విస్తృతంగా గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో టీబీ లక్షణాల పట్ల అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన చిక్తిత్స అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 2018ఏప్రిల్ 1నుంచి గుర్తించిన ప్రతి టీబీ రోగికి నెలకు రూ.500లు పూర్తి చికిత్స కాలం పోషక ఆహార నిమిత్తం అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టీబీ నిర్ధారణ పరీక్షలు చికిత్స పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని, టీబీ లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్యారోగ్యశాక అధికారి డా.ప్రమోద్కుమార్మాట్లాడుతూ జిల్లాలో 5టీబీ సెంటర్లు పెద్దపల్లి, రామగుండం, మంథని, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్లలో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 24ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 14డీఎంసీలు, టీబీ వ్యాధి నిర్ధారణ ఉపయోగించే సిబినాట్ యంత్రం గోదావరిఖనిలో ట్రునాట్ యంత్రాలు పెద్దపల్లి,మంథనిలో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశామని తెలిపారు. టీబీ వ్యాధికి 4లక్షణాలు ఉంటాయని 2వారాలకు పైగా దగ్గు, తరుచుగా జ్వరం రావడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటాయని ఇలాంటి లక్షణాలు గమనిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమాచారం అందించాలని డీఎంఅండ్ హెచ్వో తెలిపారు. టీబీ వ్యాధిగ్రస్తులు చికిత్స తీసుకొని పూర్తిగా నయమైన వారిలో సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చేవారిని టీబీ చాంఫియన్లుగా ఎంపిక చేసి వారి ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, టీబీ పట్ల ఎలాంటి భయం, ఆందోళన అవసరం లేదని పూర్తిస్థాయిలో చికిత్సతో నయం చేయవచ్చని, లక్షణాలు గలవారు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానిక పాలాభిషేకం

**ప్రతి ఒకరాకు రూ.10వేల నష్టపరిహారం**



సుల్తానాబాద్, మార్చి 23 మనం న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరోసారి రైతు బాంధవుడని నిరూపించుకున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండల కేంద్రంలో వడగళ్ళ వానతో నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం అందిస్తామని సీఎం ప్రకటించిన నేపథ్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే దాసరి మనోహర్రెడ్డి మాట్లాడుతూ పంట నష్టంపై క్షేత్రస్థాయి పర్యటనకు వె ళ్ళిన సీఎం కేసీఆర్ రైతులు నష్టపోకుండా ఉండేందుకు ఎకరానికి పదివేల రూపాయలు పునరావాస సాయం కింద అందిస్తామని ప్రకటించడమే కాకుండా 228 కోట్ల రూపాయలు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. రైతాంగాన్ని ఆదుకునేది కేవలం తమ ప్రభుత్వమేనని,బిజెపి కాంగ్రెస్లు పబ్బం గడుపుకునేందుకు అసత్యపు ప్రచారాలు మాత్రమే చేస్తాయని రైతాంగానికి ఎటువంటి సాయం చేయరన్నారు. నియోజకవర్గంలోని రైతాంగానికి సైతం పంట నష్టపరిహారం అందిస్తామని, ఎటు వంటి అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షుడు అనంతరెడ్డి,ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు,మున్సిపల్ చైర్పర్సన్ ముత్యం సునీత- రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్రావు,కెడిసిసిబి డైరెక్టర్ శ్రీరిగి శ్రీనివాస్,ఎఎంసి చైర్మన్ బుర్ర మౌనిక - శ్రీనివాస్,రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు బోయిని రాజమల్లయ్య,వైస్ ఎంపీపీ కోట స్వప్న-రాంరెడ్డి,అనుబంధ సంఘాల అధ్యక్షులు గుడుగుల సతీష్, చంద్రమౌగిళి, రాజమౌళి, లావణ్య,తాజుద్దీన్,సారయ్య,రవీందర్రెడ్డి,మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు,ఉపసర్పంచ్లు,గ్రామశాఖ అధ్యక్షులు,రై తు సమితి కో ఆర్డినేటర్లు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**

పెద్దపల్లి, మార్చి 23(మనం ప్రతినిధి): పదవ తరగతి విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఆన్ లైన్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి గురువారం తెలిపారు. ఏప్రిల్ 03వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు నేపథ్యంలో విద్యార్థులు హాల్ టికెట్లు బీఎస్ఇ. తెలంగా ణ. జీవోవీ.ఇన్ వెబ్ సైట్లో శుక్రవారం నుండి అందుబాటులో ఉంటాయని, 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు సంబంధించిన హాల్ టికెట్ను డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా విధ్యాధికారి మాధవి తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

ఇల్లంతకుంట, మార్చి 23 (మనం న్యూస్): సిఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పసుల వెంకట్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పర్యటనను అడ్డుకుంటామన్న నెపంతో పోలీసులు అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు సిఎం పర్యటనకు రావడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ, కంటి తుడుపు చర్యలుగా కాకుండా అన్నదాతలను అన్ని విధాలా ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాట్ల వీరేశం, ఎండి జమాల్, ప్రసాద్, నరేందర్ రెడ్డి, మామిడి నరేష్, బద్దం రమణారెడ్డి, సంతోష్బాబు, కాశిపాక బాబు, సుగుణాకర్ రెడ్డి, మల్లేశం, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.